మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం
08 అక్టోబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# ఖమ్మం జిల్లా లో అర్హులందరికీ ఆసరా పింఛన్లు మంజూరు చేయాలి.

**- జిల్లా కలెక్టర్‌కు ఖమ్మం జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వినతి.**

**- అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్ కాసోజు, కరుణాకర్ సుధగాని.**

**ఖమ్మం అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

ఖమ్మం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఖమ్మం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఖమ్మం జిల్లా ఇన్వార్డ్ సెక్షన్ కలెక్టరేట్ ఆఫీస్ లో కమిటీ ప్రతినిధులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ కాసోజు, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ సుధగాని మాట్లాడుతూ.. ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో వృద్ధులు, వికలాంగులు,


సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ
ఖమ్మం జిల్లా
ఫిర్యాదు / వినతిపత్రం



విధవలు, ఒంటరి మహిళలు మరియు ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన అనేకమంది అర్హత కలిగి ఉన్నప్పటికీ, ఇప్పటికీ వారికి ఆసరా పింఛన్లు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమందికి గతంలో అర్హుల జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ పింఛన్లు నిలిపివేశారని, మరికొందరి దరఖాస్తులు గ్రామ స్థాయిలో పెండింగ్‌లోనే ఉండిపోయాయని తెలిపారు. కమిటీ ప్రధాన డిమాండ్లు

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన వారి పేర్లతో ప్రత్యేక నివేదికలు తయారు చేయాలి. గతంలో దరఖాస్తు చేసుకుని ఇంకా పింఛన్ రాని వారి అర్జీలను వెంటనే పరిశీలించి, అనుమతులు మంజూరు చేయాలి. అనర్హులకు ఇస్తున్న పింఛన్లను రద్దు చేసి, నిజమైన పేదలకు, అర్హులకు మాత్రమే మంజూరు చేయాలి. తీసుకున్న చర్యలు, నిర్ణయాలపై జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించి, సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీకి లిఖిత పూర్వకంగా తెలియజేయాలి. సామాజిక న్యాయం దిశగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్ అందేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి తీసుకొచ్చే రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి.

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

**- జిల్లాలో 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై.**

**- 129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్లతో తేమ శాతం పరీక్షించుకోవాలి.**

**ఖమ్మం అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

2026--27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తిని కనీస మద్దతు ధర క్రింద విక్రయించేందుకు రైతులు పత్తిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకుని తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి కొనుగోళ్ల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిస్ పై 2026--27 సీజన్‌లో ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్ల కోసం 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం, మద్దులపల్లి, మధిర, వైరా ప్రాంతాల్లోని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు పత్తిని తీసుకువచ్చే ముందు తమకు సంబంధించిన కొనుగోలు కేంద్రం, జిన్నింగ్ మిల్లు వివరాలను ముందుగానే తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. నోటిఫై చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి కనీస మద్దతు ధర ప్రయోజనం పొందాలని తెలిపారు. తేమ శాతాన్ని ముందుగానే పరీక్షించుకోవాలి పత్తిలో తేమ శాతం నాణ్యత, ధరపై ప్రభావం చూపుతున్నందున రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు తేమ శాతాన్ని తప్పనిసరిగా పరీక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్ల ద్వారా పత్తిలో తేమ శాతాన్ని పరీక్షించుకునే అవకాశం కల్పించినట్లు



తెలిపారు. రైతులు తాము పండించిన పత్తిని సాధ్యమైనంత వరకు 8 శాతం లోపు తేమ ఉండేలా ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. 8 శాతానికి మించి తేమ ఉన్నప్పుడు ప్రతి అదనపు ఒక్క శాతం తేమకు రూ. 86.67 చొప్పున ధరలో తగ్గింపు ఉంటుందని అధికారులు తెలిపారు. పత్తిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకుని తీసుకురావడం ద్వారా ధరలో కోతను నివారించవచ్చని అన్నారు.కౌలు రైతులు తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసుకోవాలికౌలు రైతులు సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర క్రింద పత్తిని విక్రయించేందుకు అవసరమైన తాత్కాలిక రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముందుగానే పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. సిసిఐ ద్వారా పత్తి విక్రయించే సమయంలో రైతు ఆధార్ ధృవీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా ఆధార్ అథెంటికేషన్ చేయించుకోవాలని, వేలిముద్రలు సరిపోని సందర్భాల్లో ఐరిస్ స్కాన్, ముఖ ధృవీకరణ లేదా ఓటిపి విధానం ద్వారా ఆధార్ ధృవీకరణ చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఓటిపి విధానం వినియోగించాలంటే ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం అయి ఉండాలని సూచించారు. ఆధార్ నంబర్ లేని రైతులు ఆధార్ నమోదు గుర్తింపు పత్రంతో పాటు పాన్ కార్డు, పాస్‌పోర్ట్, ఓటరు గుర్తింపు కార్డు, ఫోటోతో కూడిన బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ప్రభుత్వం గుర్తించిన ఇతర గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్. 2026--27 సీజన్‌లో సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర క్రింద పత్తిని విక్రయించేందుకు రైతులు కపాస్ కిసాన్మొ బైల్ యాప్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. మొబైల్ నంబర్, ఓటిపి ద్వారా యాప్‌లో లాగిన్ అయి సిసిఐ కి పత్తి విక్రయించేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు కేంద్రాల వివరాలు, పత్తి విక్రయ వివరాలు, తక్పట్టి, చెల్లింపులు తదితర వివరాలను తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. రైతులందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని కనీస మద్దతు ధర పథకం ప్రయోజనాలను పొందాలని సూచించారు.రైతుల సందేహాల నివృత్తికి వాట్సాప్ హెల్ప్‌లైన్ 8897281111, కపాస్ కిసాన్ యాప్ టోల్‌ఫ్రీ నంబర్ 18005995779 ను సంప్రదించాలని తెలిపారు. పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, రైతులకు నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, కొనుగోలు కేంద్రాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు కూడా చివరి సమయంలో ఇబ్బందులు పడకుండా తేమ శాతాన్ని పరీక్షించుకోవడం, అవసరమైన రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడం, ఆధార్ ధృవీకరణకు సంబంధించిన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవడం, తమకు సంబంధించిన జిన్నింగ్ మిల్లు కొనుగోలు కేంద్రం వివరాలను తెలుసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 61 మంది ఈపీ ఆపరేటర్ల ప్లే డే మస్టర్ భత్యం వెంటనే చెల్లించాలి.

**- జేవీఆర్ ఓసీ యాజమాన్యానికి జేఏసీ వినతి.**

**సత్తుపల్లి అక్టోబర్ 07 మీ వార్త ఆర్ సి:**

సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో 2026 ఫిబ్రవరి 1వ తేదీకి సంబంధించి నాలుగు మస్టర్లు లేకపోవడంతో, మూడు మస్టర్లలో పనిచేస్తున్న 61 మంది ఈపీ ఆపరేటర్లకు యాజమాన్యం ప్రత్యేక అనుమతితో ప్లే డే నిర్వహించింది. అయితే ప్లే డే నిర్వహించి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత కార్మికులకు ఆ రోజు ప్లే డే మస్టర్ భత్యం చెల్లించకపోవడంపై కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చించడం జరిగిందని, అలాగే డైరెక్టర్లకు సైతం వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఇప్పటివరకు ప్లే డే మస్టర్ భత్యం చెల్లించకపోవడంపై గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సత్తుపల్లి జేవీఆర్ ఓసీ కార్మికులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)గా ఏర్పడి యాజమాన్యానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, యాజమాన్యం ప్రత్యేక అనుమతితో ప్లే డే విధులు నిర్వహించేందుకు అనుమతించిన 61 మంది ఈపీ ఆపరేటర్లకు సంబంధించిన ప్లే డే మస్టర్‌ను వెంటనే నమోదు చేసి, పెండింగ్‌లో ఉన్న మస్టర్ భత్యాన్ని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎనిమిది నెలలుగా ప్లే డే మస్టర్ భత్యం చెల్లించకపోవడం వల్ల సంబంధిత కార్మికులకు ఆర్థిక నష్టం జరుగుతోందని, యాజమాన్యం ఈ సమస్యను ఇకపై ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికుల హక్కుగా రావాల్సిన భత్యాన్ని వెంటనే చెల్లించి సమస్యకు ముగింపు పలకాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి



చేశారు.ఈ కార్యక్రమాన్ని గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘ నాయకులు ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, టీబీజీకేయస్ నాయకులు రఘువీర్, హెచ్‌ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ప్రాతినిధ్య సంఘ ఫిట్ సెక్రటరీ సీతారామరాజు, మురళీకృష్ణ, సుధాకర్, అస్గర్ ఖాన్, నరేందర్, పీవీ రాజు, సందీప్, ఇక్బాల్ తదితర వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేవరకు పోరాటం ఆగదు.

**- టైరు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయండి రాష్ట్ర నేత వాసిరెడ్డి భాస్కరరావు.**

**ఖమ్మం అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

ఖమ్మం నగరం లో తెలుగుదేశంపార్టీ టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు ఈనెల 9వ






తారీఖున జరగబోయే ఆర్టీసీ గుర్తింపు ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ టిఎన్టియుసి అనుబంధ సంఘమైన కార్మిక పరిషత్తు కార్మికులకై పోరాటం నిరంతరం చేసేందుకు మా పూర్తి మద్దతుగా రీజనల్ ఓటు రాష్ట్ర ఓటు రెండూ టైరు గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల ఓటర్లను పత్రికా ముఖంగా ఓటర్లను అభ్యర్థించినట్లు తెలియజేశారు.

## పుసుగుప్పలో విద్యార్థులకు వైద్య శిబిరం.



**చర్ల అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిది:**

చర్ల మండలంలోని పుసుగుప్ప ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హారిక ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.శిబిరంలో వివిధ చిన్నచిన్న అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 22 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. ఎక్కువ మంది విద్యార్థులు చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.

**సీజనల్ వ్యాధులపై అవగాహన**

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వచ్చే కాలానుగుణ వ్యాధులు, జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజూ రెండు పూటలా స్నానం చేయాలని, భోజనానికి ముందు, భోజనం చేసిన తర్వాత, మరుగుదొడ్డిని ఉపయోగించిన అనంతరం తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు.మధ్యాహ్న భోజనం పరిశీలన అనంతరం పాఠశాలలో విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనాన్ని వైద్య సిబ్బంది పరిశీలించారు. ఆహారం తయారీ, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయుల పాల్గొనడంఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు రాంప్రసాద్, ఆరోగ్య సహాయకుడు నరసింహారావు, పాఠశాల ఉపాధ్యాయులు కవిత, ప్రణతి, ఆశా కార్యకర్తలు లావణ్య, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలి.

**- బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు.**

**నేలకొండపల్లి అక్టోబర్ 07 మీ వార్త ఆర్ సి:**

**నేలకొండపల్లి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత కలిగిన యువత తప్పనిసరిగా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని నేలకొండపల్లి బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు అన్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాకుండా,



ప్రజాప్రతినిధుల ఎంపికలో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే ముఖ్యమైన అవకాశం అని తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లుగా నమోదు కావడానికి సంబంధిత నిబంధనల ప్రకారం, అర్హత కలిగిన వ్యక్తి సాధారణంగా ఆ నియోజకవర్గంలో నివసిస్తూ, అర్హత తేదీకి కనీసం మూడు సంవత్సరాల ముందు భారతదేశంలోని విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడై ఉండాలని, పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి ఆన్ లైన్ ద్వారా గాని, ఫారం18 ఉపయోగించి నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన వారు తమ పేర్లు ఇప్పటికే నమోదయ్యాయా లేదా పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైతే ఎన్నికల అధికారుల సూచనల మేరకు దరఖాస్తు చేసుకోవాలని బొడ్డు బాబురావు కోరారు. ఎన్నికల సంఘం ఓటర్ల సేవల పోర్టల్ ద్వారా ఓటరు సంబంధిత సేవలను అందిస్తోంది.ప్రత్యేకంగా మొదటిసారి పట్టభద్రులైన యువత ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకుని, తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## భాగ్యనగర్ తండా లో తొలిరీఛార్జ్ బోర్ వెల్ పనులు పూర్తి

- పరిశీలించిన వి బిజీ రాంజీ పిడి.

**కారేపల్లి అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిధి:**



భవిష్యత్ లో భూగర్భ జలలా కొరత ఏర్పడకుండా వర్షపు నీటిని భూగర్భం లోకి మళ్ళించే లక్ష్యం తో వీబీజీ రాం జి ద్వారా చేపట్టిన బోర్ వెల్ రీఛార్జ్ పనులు తొలి సారిగా మండల పరిధిలోని భాగ్యనగర్ తండా లో పూర్తయింది. ఈ పనులను పీడీ కొండపల్లి శ్రీరామ్, బుధవారం పరిశీలించి పనుల నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేస్తూ భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ ను అభినందించారు. బోర్ వెల్ రీఛార్జ్ విధానం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భజాలల్ని పెంపొందించడం తో పాటు రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి నివారణకు ఈ కార్యాక్రమ పనులు ఎంతగానో ఉపయోగపడుతాయని పీడీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీ డి లు చలపతి, శ్రీదేవి, ఎంపీడీఓ పద్మ, భాగ్యనగర్ తండ గ్రామం సర్పంచ్ బానోత్ హీరాలాల్, ఏపీవో కోటేశ్వరరావు, ఈసీ సుధీర్, పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ లు రాంబాబు, వసంత్, గ్రామస్తులు గుగులోత్ బాబు, పంచాయతీ సిబ్బంది రాందాస్, హేంచంద్, నంద, లకన్, గణేష్, రమేష్, రాకేష్, రాదా తదితరులు పాల్గొన్నారు.

## సీఈసీ రాజీనామా చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి: గుడిపూడి తిరుమల రావు

**కారేపల్లి అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిధి:**



దేశంలో ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని కారేపల్లి గ్రామంలో బుధవారం మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియపై ప్రతిపక్షాలు, ప్రజల నుంచి వ్యక్తమవుతున్న అనుమానాలు, ఆరోపణలకు ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలతో సమాధానం చెప్పాలని కోరారు. ఓటరు జాబితాల నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో పారదర్శకత ఉండాలని అన్నారు. ఎన్నికల సంఘం పనితీరుపై వస్తున్న ఆరోపణలకు సంతృప్తికరమైన వివరణ ఇవ్వలేని పరిస్థితి ఉంటే, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి" అనిడిమాండ్ చేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ప్రజల ఓటు హక్కును పరిరక్షించి ఎన్నికల వ్యవస్థపై విశ్వాసాన్ని బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## విబిజీ రాంజీ పనులను పరిశీలించిన పిడి శ్రీరామ్

- పనుల ప్రదేశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి పిడి శ్రీరామ్.



**కారేపల్లి అక్టోబర్ 07 మీ వార్త:**

వి బి జి రాంజీ పనులు చేస్తున్న కూలీలు పనుల ప్రదేశాల్లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని పిడి శ్రీరామ్ అన్నారు. సింగరేణి మండలం సింగరేణి మండలం, అప్పాయిగూడెంగ్రామ పంచాయతీ. లో జరుగుతున్న వి బి జి రామ్ జి పనులను పిడి శ్రీరామ్ బుధవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీలో చేపడుతున్న సీసీటీ పనులను పిడి చూశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్ అప్పాయిగూడెం పాఠశాలలో చేపడుతున్న కమ్యూనిటీ సోక్ పిట్ పనులను పరిశీలించి, పనుల పురోగతి, నాణ్యత పనుల నిర్వహణపై సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు.అలాగే పనుల్లో పాల్గొంటున్న వేజ్ సీకర్స్‌కు పని ప్రదేశంలో తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు, పనులను నాణ్యతతో నిర్వహించడం, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

వేజ్ సీకర్స్‌ను ఉద్దేశించి ఎంపీడీవో పద్మ మాట్లాడుతూ.. పనులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు ప్రమాణాలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పని ప్రదేశంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని, అధికారులు సిబ్బంది ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కమ్యూనిటీ సోప్ పిట్, డ్రైన్ ఎండ్ సోప్ పిట్ లను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్, గ్రామంలో కొనసాగుతున్న వి బి జి రామ్ జి పనుల పురోగతి, పనుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పిడి శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లి, వాటికి తగిన పరిష్కారాలు చూపించాలని కోరారు. అలాగే మేట్ కు సంబంధించిన మేట్ పేమెంట్‌ను సకాలంలో చెల్లించాలని, అర్హత కలిగి అవసరం ఉన్న కుటుంబాలకు కొత్త జాబ్ కార్డులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏ పి డి శ్రీదేవి ఏపీవో చలపతి రావు సర్పంచ్ దండు ప్రవీణ్ ఏపీవో కోటేశ్వర రావు ఈసీ సుధీర్ పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి ప్రధాన అధ్యాపకురాలు సత్యవతి బి ఎఫ్ టి లు లు వసంత్, రాంబాబు, పార్వతి, మేట్ అజ్మీరా సురేష్,హ్యాండ్ పంపుల మెకానిక్ మోహన్ రావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం.

**సత్తుపల్లి అక్టోబర్ 07 మీ వార్త అర్ సి:**

సత్తుపల్లి రానున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నద్ధమవుతూ సత్తుపల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం, పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు నమోదు జరిగేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చురుగ్గా పనిచేయాలని సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వైద్యులు, ఇతర అర్హులైన గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించి, వారిని కలిసి ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు పూర్తయ్యే వరకు ప్రత్యేక దృష్టి సారించి





ఇంటింటికీ వెళ్లి కార్యక్రమాన్ని నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన ఓటర్లు దసరా సెలవుల సందర్భంగా స్వగ్రామాలకు వచ్చే అవకాశం ఉన్నందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి ఓటు నమోదు జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై సండ్ర వెంకట వీరయ్య విమర్శలు చేశారు. ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సండ్ర పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరును గుర్తించి ఓటు నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు.

## నాయి బ్రాహ్మణ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.

- తోటపల్లి రమణ డివిజన్ అధ్యక్షులు, అందుర్తి వెంకట్రావు ఉపాధ్యక్షులు.

**చర్ల అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు తోటపల్లి రమణ, ఉపాధ్యక్షులు అందుర్తి వెంకట్రావు కోరారు. నాయి బ్రాహ్మణులు సంప్రదాయ కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో అనేక ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.

నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలు, చట్టాలు, జీవోలు సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు సబ్సిడీ రుణాలను అందుబాటులోకి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కులవృత్తిని కొనసాగిస్తున్న వారికి ఆధునిక పరికరాలు, వృత్తి అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పథకాలు ఉన్నప్పటికీ వాటి ప్రయోజనాలు అర్హులైన నాయి బ్రాహ్మణ కుటుంబాలకు పూర్తిస్థాయిలో అందడం లేదని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయి బ్రాహ్మణుల సంక్షేమం,





కులవృత్తి పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తోటపల్లి రమణ, అందుర్తి వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరడమైనది.

## అభ్యుదయకవులను ఘనంగా సత్కరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం విలీనియం.

- కవులు సమాజ హితం కోరే సైనికులు.
- బాబురావు దోతి అధ్యక్షులు లైన్స్ క్లబ్.

**కొత్తగూడెం అక్టోబర్ 07 మీ వార్త ఆర్ సి:**

కవులు సమాజంలో జరుగుతున్న అనేక సమస్యలపై తమ కలాలను సంధిస్తూ జన చైతన్యం చేయాల్సిన బాధ్యత కవులపై ఉన్నదని లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం విలియనీయం అధ్యక్షులు దోతీ బాబు రావు ప్రత్యక్షతన ప్రోగ్రాం చైర్పర్ పర్సన్ లయన్ సత్యనారాయణఅన్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతంలో పదిమంది కవులు ఉండటం హర్షించదగ్గ విషయం అంటూ ఒకే ప్రాంతాల్లో ఇంతమంది కవులు ఉండడం ఈ ప్రాంతం చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని బాబురావు అన్నారు. రామవరం ప్రాంతం కళాకారులకు







నిలయమని ఇక్కడ నాటక రంగానికి చెందిన చాలామంది నటులు గాయకులు ఉండడం ఈ ప్రాంతం ఎంతో చైతన్యవంతంగా ఎప్పుడు ఎలాంటి సమస్య ఉత్పన్నమైన సమస్యలపై కళాకారులుగా స్పందిస్తూ ఉంటారని వారన్నారు లయన్ బాబు రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ పగడాల నగేష్, ఆర్ సి మండల రాజేశ్వరరావు, డి సి జిఎంటి కోఆర్డినేటర్ లయన్ పితాని సత్యనారాయణ, లయన్ గబ్బేట రాజయ్య, లయన్ బొక్క శ్రీనివాస్, సంయుక్తంగా నిర్వహించిన కవి సత్కారంలో గూండా నరేందర్ రావు, జినుకుల సదానందం, తూముల శ్రీనివాస్, సయ్యద్ అబ్దుల్ నజీర్, మహమ్మద్ ముస్తఫా, పర్వీన్ ముస్తఫా, జంజర్ల కృష్ణమూర్తి, విక్టోరియా రాణి, కొరివి సురేష్, కవులకు మెమొంటో శాలువాతో ఘనంగా సత్కరించారు.

## కంపెనీ సర్క్యులర్ ప్రకారం 16 జబ్బులను పరిగణలోకి తీసుకొని మెడికల్ ఇన్వాలిడేషన్ చేయాలి.

- సిఐటియు.

**కొత్తగూడెం అక్టోబర్ 07 మీ వార్త ఆర్ సి:**

సింగరేణిలో గతంలో ఉన్న సర్క్యులర్ ప్రకారం 16 జబ్బులు ఉన్న కార్మికులకు రెండు సంవత్సరాల ముందు కారుణ్య నియామకాల కింద దరఖాస్తు చేసుకున్న కార్మికులకు మెడికల్ బోర్డు అన్ ఫిట్ చేసి వారి డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు వేతన కమిటీ సభ్యులు మంద నరసింహారావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం షిఫ్ట్ లో వీకే సిఎం ఓసి నందు జరిగిన పిట్ మీటింగ్లో నరసింహారావు మాట్లాడుతూ కార్మిక కుటుంబాలకు అన్యాయం జరగకుండా మెడికల్ బోర్డు నిర్వహించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కాలు విరిగిన కార్మికులతో పాటు గుండె కు స్టంట్ వేసిన వారికి అండర్ గ్రౌండ్ అండ్ ఫిట్ చేసి సర్ఫేస్ కు ఫిట్ ఇవ్వటం తీవ్ర అన్యాయమని, గతంలో మాదిరిగా ఈ జబ్బుల కింద దరఖాస్తు పెట్టుకున్న వారికి 70 నుంచి 90% వరకు అని పెట్టు చేసే వారని కానీ గత 15



నెలలుగా మెడికల్ బోర్డు ఆఫ్ నిలుపుదల చేస్తే నిమ్మకు నేర్తునట్లు ఉన్న గెలిచిన ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి సంఘాలు చివరకు పునరుద్ధరింప చేశామని ఘన విజయం సాధించామని పెద్ద పెద్ద వాల్ పోస్టర్లు వాట్సాప్ లలో చెక్కర్లు కొట్టించిన ఈ సంఘాలు ఇప్పుడు కేవలం 10%, 12% మాత్రమే మెడికల్ అన్ఫిట్ అవుతుంటే కళ్ళు లేని కబోదలు లాగా చూస్తూ ఉన్నాయని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఈ పరిస్థితిని కార్మికులు తీవ్రమైన మనోవేదనకు గురౌతున్నారు . గెలిచిన సంఘాల పట్ల తీవ్ర వ్యతిరేకతతో రాబోయే ఎన్నికల్లో సింగరేణి కార్మికులు వారికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ముఖ్యంగా సొంత ఇంటి పథకం అమలు చేయలేకపోయారని ఆయా సంఘాలు వారి గెలిచిన గడువు పూర్తి అయిందని కాబట్టి మళ్లీ ఎన్నికలు అయ్యేంతవరకు యజమాన్యం వెంటనే సర్క్యులర్ జారీ చేసి అన్ని సంఘాలను సమానంగా చూడాలని ఆయన అన్నారు. వికె సిఎం ఓసి తో సహా అన్ని కొత్త గా వచ్చే ఓపెన్ కాస్ట్ లలో పూర్తిగా బొగ్గుతో సహా ప్రైవేటు వారికి ఇస్తా ఉంటే పర్మినెంట్ కార్మికుల పరిస్థితి రాబోయే కాలంలో గడ్డు పరిస్థితిగా మారబోతుందని అన్నారు. రాబోయే కాలంలో సిఐటియు లాంటి నిజాయితీగల నిబద్ధతతో పనిచేసే సంఘాన్ని బలపరచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎలగొండ శ్రీరామ్మూర్తి, రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, భుక్యా రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా తహశీల్దార్‌కు మెమోరాండం.

**దమ్మపేట అక్టోబర్ 07 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను కాంగ్రెస్ శ్రేణులు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టుతూ, ఓటర్ల పేర్లను అక్రమంగా తొలగిస్తున్న తీరు పై, ముఖ్యంగా వెనుకబడిన, పేద వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించడం ముమ్మాటికీ ఓట్ల దొంగతనమే అని బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు దమ్మపేట తహశీల్దార్ కి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పగడాల రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, దమ్మపేట ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, నాచారం సర్పంచ్ చీకటి కన్నయ్య, నాచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుంజి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లతో వెలుగుమట్ల పేదల సొంతింటి కల సాకారం.





- నవంబర్ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో ఇండ్ల నిర్మాణాలు, మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి.
- వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిధి:**

పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను తనిఖీ చేసి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. గోడల నిర్మాణం, స్లాబ్ పనులు, పైకప్పు పనులు, తుదిదశ నిర్మాణ పనుల పురోగతిని ఒక్కొక్క ఇంటి వారీగా పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలనిఆదేశించారు.లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ, నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేలా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ నెలాఖరు నాటికి ఇళ్ల నిర్మాణాలతో పాటు అంతర్గత రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాల పనులను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులకు నిర్మాణ సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా, నిర్మాణం పూర్తయిన దశల ఆధారంగా ప్రతి సోమవారం బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇల్లు పూర్తయిన అనంతరం మొత్తం రూ.5 లక్షల వరకు ప్రభుత్వ ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వివరించారు.ఇప్పటికే అర్హత పొందిన లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులు తమ సొంతింటిలో గృహప్రవేశం చేసేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో కూడిన శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.

**దమ్మపేట అక్టోబర్ 07 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు మంగళవారం సర్పంచ్ పగడాల రమాదేవిరాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఆరుగురు లబ్ధిదారులకు రూ.2,02.000/- రెండు లక్షల రెండు వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, గ్రామ పెద్దలు అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజలు అవసరమైన సందర్భాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కార్యదర్శి కొల్లు దుర్గారావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు పెరుమాళ్ళ కృష్ణమూర్తి, చిన్నశెట్టి గోపి, ముక్తేశ్వరరావు, గట్ల సర్వేశ్వరరావు, కుప్పాల రాంబాబు, దారా సత్యనారాయణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా దారా రమేష్ నియామకం.

**దమ్మపేట అక్టోబర్ 07 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గ వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షుడిగా దమ్మపేట గ్రామ పంచాయతీకి చెందిన 14వ వార్డు సభ్యులు దారా రమేష్ ను నియామకం చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు నక్క లక్ష్మీ ఆదేశాల మేరకు దారా రమేష్‌ను అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని వార్డు మెంబర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని, వార్డు మెంబర్లు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంతో పాటు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఫోరం నాయకుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నా మీద నమ్మకంతో నన్ను అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించేందుకు సహకరించిన తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు నక్క లక్ష్మీ, వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్, ప్రతీ ఒక్క వార్డు సభ్యులకు దారా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దమ్మపేట మండల ప్రజలు దారా రమేష్ కి అభినందనలు తెలియజేశారు.

## అండర్-20 రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీల విజయవంతానికి మీడియా సహకారం అందించాలి

**అశ్వారావుపేట అక్టోబర్ 7 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 10, 11, 12 తేదీలలో నిర్వహించనున్న అండర్-20 తెలంగాణ రాష్ట్ర స్థాయి 34 జిల్లాల బాలికల కబడ్డీ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సహకరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణ కోరారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో మూడు రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నేపథ్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని 34 జిల్లాల నుంచి బాలికల జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని తెలిపారు

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు అశ్వారావుపేట నియోజకవర్గంలో నిర్వహించడం ఎంతో గర్వకారణమని పోటీలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా అశ్వారావుపేట నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన సమాచారం ప్రజలకు క్రీడాభిమానులకు విస్తృతంగా చేరేలా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తమ వంతు సహకారం అందించాలని కోరారు క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా పోటీల వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని సూచించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో జరుగుతున్న ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ఘనంగా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## పేషెంట్ల సౌకర్యార్థం మేల్ వార్డు ప్రారంభం.

**అశ్వరావుపేట అక్టోబర్ 07 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల అశ్వారావుపేటలో పేషెంట్ల సౌకర్యార్థం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిధులతో నిర్మించిన నూతన మేల్ వార్డు రూమ్‌ను ప్రారంభించారు .ప్రాంతీయ వైద్యాధికారి రవి బాబు , భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల పట్ల సిబ్బంది బాధ్యతగా మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. కొంతమంది సిబ్బంది పనితీరుపై ఫిర్యాదులు తన దృష్టికి వచ్చినట్లు పేర్కొంటూ విధుల్లో నిర్లక్ష్యం లేకుండా తమ పద్ధతిని మార్చుకోవాలని సూచించారు. పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ అవసరమైన వైద్య సహాయం అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయే రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లిస్తాం.

- భూసేకరణ సర్వేకు రైతులు సహకరించాలి.
- సీతారామ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం.

**కామేపల్లి అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిధి:**



సీతారామ ప్రాజెక్టు కాలువల కింద భూములు కోల్పోయే రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లిస్తామని రైతులందరూ భూ సేకరణ సర్వేకు సహకరించాలని సీతారాం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం విజ్ఞప్తి చేశారు.బుధవారం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కొండాయిగూడెం,కొమ్మినేపల్లి రెవెన్యూ గ్రామాల సీతారామ ప్రాజెక్ట్ కాలువల రైతుల భూసేకరణ అవగాహన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2 వేల కోట్లతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు ద్వారా 10 వేల ఎకరాల సాగు భూమికి గోదావరి జలాలు అందించడం జరుగుతుందని వెల్లడించారు.కొమ్మినేపల్లి, కొండాయిగూడెం రెవెన్యూ గ్రామాల పరిధిలో కాలువల నిర్మాణాలకు 100 ఎకరాలు భూమిని సేకరించనున్నట్లు వెల్లడించారు.రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం భూమి విలువకు అదనంగా మూడు రేట్లు రైతులకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. భూమితో పాటు అందులో ఉండే ఆస్తులకు కూడా విలువ కట్టించి పరిహారం అందించడం జరుగుతుందని వివరించారు. రైతులు అందుబాటులో ఉండి ఫీల్డ్ లో సర్వేకు సహకరించాలని తమ తమ భూముల వివరాలు నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కెవి శ్రీనివాసరావు, సీతారామ ప్రాజెక్టు (ఇరిగేషన్) డిఈ మోతిలాల్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సర్పంచ్ డి.అనురాధ,ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్ రావు, జిపిఓ కందయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.శంకర్, రెవిన్యూ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

- జిల్లా నాయకులు బాదావత్ శ్రీను.

**కామేపల్లి అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిధి:**



తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు బాదావత్ శ్రీను పిలుపునిచ్చారు.కామేపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో జరిగే రాష్ట్ర మహాసభలకు గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో గిరిజనులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి రావాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, గిరిజన నాయకుడు ఠాను నాయక్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తే గిరిజనులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గిరిజనుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని బాదావత్ శ్రీను కోరారు.

## తెలంగాణ రాష్ట్ర బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ ను ఘనంగా సత్కరించిన డాక్టర్ భట్టు నాగేశ్వరరావు.

**కామేపల్లి అక్టోబర్ 07 మీ వార్త ప్రతినిధి:**



బీజేపీ తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నూకల మధుకర్ కి బీజేపీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు, భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ హైదరాబాద్ అడ్వైజరీ కమిటీ సభ్యులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు బుధవారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘన స్వాగతం పలికారు. బర్కత్పురాలోని బీజేపీ సిటీ ఆఫీస్‌లో మధుకర్‌ను శాలువాతో సత్కరించి, స్వీట్ అందజేశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచంద్రరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గౌతమ్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు సారంగపాణి తదితర నాయకులు, పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ భట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో కొనసాగుతున్న అభివృద్ధి, ప్రజాసేవా కార్యక్రమాల స్ఫూర్తితో తెలంగాణలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తూ, అందరినీ కలుపుకొని ముందుకు సాగడం ద్వారా పార్టీ సంస్థాగత బలం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.మధుకర్ నాయకత్వంలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెరిగి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి జరగాలని, తెలంగాణలో బీజేపీ కాషాయ జెండా మరింత బలంగా ఎగరాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ మరింత ముందుకు సాగాలని డాక్టర్ భట్టు నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి.

**అశ్వారావుపేట అక్టోబర్ 07 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**



అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ సమస్యలు ప్రజలకు సంబంధించిన వివిధ అంశాలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రాచలం ఐటీడీఏ పీఓ బి. రాహుల్, దమ్మపేట ఎమ్మార్వో డిప్యూటీ కలెక్టర్ ఎం. మురళి, రెవెన్యూ శాఖకు చెందిన ఐదు మండలాల ఎమ్మార్వోలు ఇతర ముఖ్య అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు ప్రజల నుంచి వస్తున్న వినతులు భూ సంబంధిత అంశాలు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సమస్యలను అధికారులు సమన్వయంతో పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

సమస్యల పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## పంచభూతాల సాక్షిగా ఘనంగా

## వరుణ యాగం,వరుణ జపము...

**ఈవో రెబ్బా వీరయ్య**

**మద్దికేర:** మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామంలో వెలసిన శ్రీ భూదేవి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి ఆలయంలో భారతదేశం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కర్నూలు జిల్లా,పత్తికొండ నియోజకవర్గం,మద్దికేర మండలం, పెరవలి గ్రామం అంతటా విస్తారంగా వర్షాలు కురవాలని,పాడి పంటలు పండి అంతటా సుభీక్షంగా ఉండాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో పంచభూతాల సాక్షిగా వేద పండితుల మంత్రోచ్చారణతో ఘనంగా వరుణ యాగం,వరుణ జపము కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పారా రవికుమార్ సమక్షంలో,అర్చకులు కోమండూరి రంగనాథచార్యులు బృందం వేకువ ఝామున శ్రీ భూదేవి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి మూలమూర్థులకు పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి,నూతన వస్త్రాలు,ఆభరణాలు ధరింపజేసి, విష్ణు సహస్ర నామర్చన, కుంకు మార్చనలు చేసి,గంధపుష్ప ధూపదీప నైవేద్యం సమర్పించి మంగళహారతి ఇచ్చారన్నారు. అనంతరం శ్రీ భూదేవి శ్రీరాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి, చక్రత్తాల్వార్ పెరుమాళ్ళ ఉత్సవ మూర్థులను కళ్యాణ మండపంలోకి వెంజేపుచేశారన్నారు.అర్చకులు హోమం వెలిగించి, వరుణ యాగం చేశారు.ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్ ఆలయానికి విచ్చేసి, యాగంలో పాల్గొని,పూర్ణాహుతి సమర్పించారని ఆయన తెలిపారు.పూర్ణాహుతి అనంతరం అర్చకులు నీటి డ్రమ్ములలో మునిగి వరుణ జపము చేశారన్నారు.అనంతరం అర్చకులు మహా మంగళహారతి ఇచ్చారు. వరుణ యాగం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు మధుసూదన ఆచారి,నరసింహ ఆచారి లు తీర్థప్రసాదాలు ఇచ్చి,ఆశీర్వాదం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్పిటిసి వరలక్ష్మి,సాంబశివారెడ్డి,చిట్టెన్న, పురుషోత్తం చౌదరి,మనోహర్ చౌదరి, పత్తికొండ రూరల్ సీఐ పెద్దయ్య నాయుడు,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నెట్టికంటయ్య,వెంకటగిరి, లక్ష్మీదేవి,మహాలక్ష్మి,ఈశ్వరమ్మ, శ్రీనివాసులు,నాగప్ప,గోపాల్, గ్రామానికి చెందిన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచభూతాల సాక్షిగా ఘనంగా

## వరుణ యాగం,వరుణ జపము...

**మద్దికేర:** మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామంలో వెలసిన శ్రీ భూదేవి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి ఆలయంలో భారతదేశం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కర్నూలు జిల్లా,పత్తికొండ నియోజకవర్గం,మద్దికేర మండలం, పెరవలి గ్రామం అంతటా విస్తారంగా వర్షాలు కురవాలని,పాడి పంటలు పండి అంతటా సుభీక్షంగా ఉండాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో పంచభూతాల సాక్షిగా వేద పండితుల మంత్రోచ్చారణతో ఘనంగా వరుణ యాగం,వరుణ జపము కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పారా రవికుమార్ సమక్షంలో,అర్చకులు కోమండూరి రంగనాథచార్యులు బృందం వేకువ ఝామున శ్రీ భూదేవి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి మూలమూర్థులకు పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి,నూతన వస్త్రాలు,ఆభరణాలు ధరింపజేసి, విష్ణు సహస్ర నామర్చన, కుంకు మార్చనలు చేసి,గంధపుష్ప ధూపదీప నైవేద్యం సమర్పించి మంగళహారతి ఇచ్చారన్నారు. అనంతరం శ్రీ భూదేవి శ్రీరాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి, చక్రత్తాల్వార్ పెరుమాళ్ళ ఉత్సవ మూర్థులను కళ్యాణ మండపంలోకి వెంజేపుచేశారన్నారు.అర్చకులు హోమం వెలిగించి,వరుణ యాగం చేశారు.ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్ ఆలయానికి విచ్చేసి,యాగంలో పాల్గొని,పూర్ణాహుతి సమర్పించారని ఆయన తెలిపారు.పూర్ణాహుతి అనంతరం అర్చకులు నీటి డ్రమ్ములలో మునిగి వరుణ జపము చేశారన్నారు.అనంతరం అర్చకులు మహా మంగళహారతి ఇచ్చారు. వరుణ యాగం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు మధుసూదన ఆచారి,నరసింహ ఆచారి లు తీర్థప్రసాదాలు ఇచ్చి,ఆశీర్వాదం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్పిటిసి వరలక్ష్మి,సాంబశివారెడ్డి,చిట్టెన్న, పురుషోత్తం చౌదరి,మనోహర్ చౌదరి, పత్తికొండ రూరల్ సీఐ పెద్దయ్య నాయుడు,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నెట్టికంటయ్య,వెంకటగిరి, లక్ష్మీదేవి,మహాలక్ష్మి,ఈశ్వరమ్మ, శ్రీనివాసులు,నాగప్ప,గోపాల్, గ్రామానికి చెందిన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి పైచర్యలు దిశగా అడుగులు



**హైదరాబాద్ :** తెలంగాణలో పాడి కౌశిక్ రెడ్డిపై ఎథిక్స్ కమిటీ విచారణ హాట్ టాపిక్‌గా మారింది. కౌశిక్ రెడ్డి వ్యవహారశైలిపై అసెంబ్లీలో వచ్చిన ఫిర్యాదులు, తదనంతరం చోటుచేసుకుంటున్న పరిణామాలు కలకలం రేపాయి. ఈ అంశంపై విచారణ జరపాల్సిందిగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఎథిక్స్ కమిటీని ఆదేశించారు. దీనిపై విచారణ చేపట్టిన ఎథిక్స్ కమిటీ పాడి కౌశిక్ రెడ్డిని విచారణకు ఆదేశించింది. అయితే ఇప్పటికే పలు మార్లు తనకు గడువు కావాలంటూ పాడి కౌశిక్ రెడ్డి లేఖలు రాస్తూ వచ్చారు. అయితే ఎథిక్స్ కమిటీ రేపటి వరకూ గడువు ఇవ్వడంతో.. తదుపరి ఎలాంటి పరిణామాలు జరుగుతాయనేది ఆసక్తి రేపుతోంది.అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రవర్తన హుందాగా ఉండాలనే నిబంధనలున్నాయి. అయితే గత కొంతకాలంగా అసెంబ్లీలో పాడి కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి, ఆయన చేసిన వ్యాఖ్యలు, అధికార పార్టీ నేతలతో ఘర్షణ వాతావరణంపై ఫిర్యాదులు వచ్చాయి. సభలో సభా మర్యాదలను ఉల్లంఘించారనే ఆరోపణలతో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాలు కూడా నడిచాయి. ఈ నేపథ్యంలోనే ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదులు అందాయి.

# ఆసుపత్రి పేరుతో దోపిడీ వ్యాపారమా?

## పార్ట్‌టైమ్ వైద్యులు.. ఫుల్‌టైమ్ బిల్లులు!




**మహబూబాబాద్,** వైద్యం అంటే ప్రాణాలను కాపాడే పవిత్రమైన సేవ. అయితే కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవల కంటే ఆసుపత్రి నిర్వహణ, మందుల విక్రయాలు, వైద్య పరీక్షలు, బెడ్ ఛార్జీలే ప్రధాన ఆదాయ మార్గాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యుల అందుబాటు నుంచి రోగికి రాసే మందులు, చేయించే పరీక్షల వరకు ప్రతిదానిపైనా పారదర్శకత అవసరమన్న డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో శాశ్వతంగా అందుబాటులో ఉండే వైద్యుల కంటే, వారానికి ఒకటి రెండు రోజులు లేదా పరిమిత సమయం మాత్రమే వచ్చే సందర్శక వైద్యులపై ఆధారపడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అత్యవసర సమయాల్లో మాత్రం రోగులకు నిరంతర వైద్య పర్యవేక్షణ ఎలా అందుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైద్యుడి కంటే.. మెడికల్ షాప్, ల్యాబ్ ముందా?కొన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలతోపాటు అదే ప్రాంగణంలో మెడికల్ షాపులు, ల్యాబొరేటరీలు నిర్వహించడం సాధారణంగా మారింది. రోగికి అవసరమైన మందులే సూచించారా? అవసరమైన పరీక్షలే చేశారా? లేక అదనపు మందులు, పరీక్షలతో బిల్లులు పెరుగుతున్నాయా? అనే అనుమానాలు రోగులు, వారి కుటుంబ సభ్యుల్లో వ్యక్తమవుతున్నాయి.చిన్న జ్వరానికే భారీ మందుల జాబితా.. సాధారణ అనారోగ్యానికే వరుస పరీక్షలు.. అవసరానికి మించి ఆసుపత్రిలో చేర్పించాల్సిన పరిస్థితులు ఉన్నాయన్న ఆరోపణలపై వైద్యారోగ్య శాఖ సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.బెడ్‌పై రోగి.. పెరుగుతున్న బిల్లు చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన తర్వాత బెడ్ ఛార్జీలు, నర్సింగ్ ఛార్జీలు, వైద్యుల సందర్శన రుసుములు, పరీక్షల ఖర్చులు, మందుల బిల్లులు ఇలా ఒక్కొక్కటి చేరుతూ చివరకు సామాన్య కుటుంబానికి భారంగా మారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని పలువురు వాపోతున్నారు.అసలు చికిత్స ఖర్చెంత? అదనపు ఛార్జీలు ఎందుకు? ఏ పరీక్ష ఎందుకు అవసరం? ఏ మందు ఎందుకు సూచించారు? అనే వివరాలను రోగికి స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉంది.అధికారుల తనిఖీలు.. కేవలం కాగితాలకే పరిమితమా? ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణ, వైద్యుల అర్హతలు, సిబ్బంది అందుబాటు, మౌలిక వసతులు, అగ్నిమాపక భద్రత, ల్యాబ్, ఫార్మసీ నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. అయితే తనిఖీలు జరుగుతున్నా అక్రమాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు నిజమైతే.. వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.ముఖ్యంగా చిన్న క్లినిక్‌లపై మాత్రమే చర్యలు తీసుకుంటూ, పెద్ద ఆసుపత్రుల్లో నిబంధనల అమలును విస్మరిస్తున్నారన్న ఆరోపణలు ఉంటే వాటిపైనా సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వారి స్థాయితో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలి అన్న డిమాండ్ వ్యక్తమవుతోంది.కలెక్టర్ దృష్టి సారించాల్సిందేప్రజల ఆరోగ్యంతో ముడిపడిన అంశం కావడంతో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రైవేట్ ఆసుపత్రులపై సమగ్ర తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.ప్రతి ఆసుపత్రిలో అర్హత కలిగిన వైద్యులు అందుబాటులో ఉన్నారా? అనుమతులు, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? రోగులకు అవసరమైన చికిత్సలే అందుతున్నాయా? మందులు, పరీక్షల విషయంలో పారదర్శకత ఉందా? బిల్లుల పేరుతో రోగులపై అనవసర భారం పడుతున్న అధికారుల మౌనం వీడేది ఎన్నడు?.

# స్థానిక ఎన్నికలపై కూటమి కసరత్తు



**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ కూటమి నేతల్లో సీట్ల పంపకాలు, పోటీ చేసే స్థానాలపై ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఉదయం 9.45 గంటలకు ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో భేటీ కాగా, రెండు గంటలపాటు పలు అంశాలపై చర్చించారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈ భేటీలో పాల్గొనలేదు. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వైజాగ్ పర్యటన కారణం గా అటెండ్ కాలేక పోతున్నారని పార్టీ నేతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సీట్ల సర్దుబాటుపై ఇప్పటికే మాధవ్, చంద్రబాబు మధ్య సమావేశం జరిగినట్లు వెల్లడించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య స్థానాల సర్దుబాటుపై చర్చించనున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఏ పార్టీ ఎక్కడ పోటీ చేస్తుంది, ఎలాంటి వ్యూహాలు అనుసరించాలనే దానిపై చర్చిస్తున్నట్లు సమాచారం. కార్పొరేషన్లలో మేయర్ అభ్యర్థుల ఎంపికపై చర్చ జరగనుంది. ఏపీ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. కానీ ఈ అంశం సుప్రీంకోర్టులో ఉన్నందున, దీనిపై ఎలా ముందుకెళ్లాలి, ప్రస్తుతానికి ఏమీ తేలకపోతే పార్టీ పరంగానైనా రిజర్వేషన్లు ఇవ్వాలా అని చర్చించే అవకాశముంది. ఈ సమావేశం అనంతరం కూటమి సమన్వయ కమిటీలోని టీడీపీ నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. ఇప్పటివరకు మూడుసార్లు జరిగిన కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు, అభ్యర్థుల ఎంపికపై జరుగుతున్న కసరత్తు వంటి అంశాల్ని వారు పార్టీ అధినేత చంద్రబాబుకు వివరించనున్నారు. కూటమి పొత్తులో భాగంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలకు పార్టీ నేతలు, కార్యకర్తలు కట్టుబడి ఉండాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఇదివరకే పలుమార్లు సూచించారు. తాము సంస్థాగతంగా అంత పటిష్టంగా లేము అని, పార్టీని మరింత బలోపేతం చేసుకుంటూ, కూటమి పెద్దల నిర్ణయాలకు అనుగుణంగా ఎన్నికల్లో పోటీ చేసి విజయాలు సాధించాలని పలుమార్లు పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కూటమి పక్షాలు కలిసికట్టుగా పనిచేయాలని ఈ భేటీలో నిర్ణయించినట్లు సమాచారం. శాతం లెక్కలతో సంబంధం లేకుండా క్షేత్రస్థాయిలో ఏ పార్టీకి బలం ఉంటే వారికే సీట్లు కేటాయించాలనే అంశంపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. వైసీపీకి ఒక్క స్థానం కూడా దక్కకుండా చేయాలనే పట్టుదలతో కూటమి నేతలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. తొలి దశలో జరగనున్న నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికలపై ఈ చర్చలు కేంద్రీకృతమయ్యాయి. శుక్రవారం సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ విచారణకు రానున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఏ క్షణంలోనైనా స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని నేతలు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి కమిటీల ఏర్పాటు ద్వారా సమన్వయంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు.

**బీసీ రిజర్వేషన్లపై ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు**

ఏపీలో బీసీ రిజర్వేషన్లపై సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. తమిళనాడు తరహాలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంపై పూర్తి అంశాలతో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధ రక్షణ కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించాలని హైకోర్టు పేర్కొంది. రిజర్వేషన్ చట్టాలను రాజ్యాంగంలోని 31బీ ప్రకారం 9వ షెడ్యూల్‌లో చేర్చడంపై జవాబు ఇవ్వాలని ఆదేశించింది. ఏపీ ప్రభుత్వ కౌంటర్‌కు అక్టోబర్ 28 వరకు గడువు ఇచ్చిన హైకోర్టు.. ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసింది.స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఇటీవల తీర్పు ఇచ్చిన క్రమంలో ఏపీ ప్రభుత్వాన్ని పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించింది. జీవోలతో కాకుండా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధ రక్షణ కల్పించే అవకాశాలపై హైకోర్టు ప్రశ్నించింది. ఈ అక్టోబర్ 28లోగా ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాల్సి ఉండగా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది.బీసీ, ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తికి తగ్గట్లుగా విద్యా, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. తమిళనాడు తరహాలో రిజర్వేషన్లపై ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చేలా ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని అఖిల భారత బీసీ సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఆలా వెంకటేశ్వర్లు గతేడాది వేసిన పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జస్టిస్ బీఎస్ భానుమతి ఆదేశించారు. ఈ అంశంలో తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేశారు.

ఈ పిటిషన్‌లో తనను రెండో పిటిషనర్‌గా చేర్చుకోవాలని (ఇంప్లీడ్) అఖిల భారత బీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, రిటైర్డ్ జడ్జి జస్టిస్ వి.ఈశ్వరయ్య అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సీనియర్ లాయర్ కేజీ కృష్ణమూర్తి వాదనలు వినిపిస్తూ రెండో పిటిషనర్‌గా ఈశ్వరయ్య చేరికకు అభ్యంతరం లేదన్నారు. ఏపీ ప్రభుత్వం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. బీసీ జనగణన, డెడికేటెడ్ కమిషన్ అంశాలపై ఇటీవల ఇచ్చిన తీర్పును కోర్టు దృష్టికి తెచ్చారు.

జస్టిస్ ఈశ్వరయ్య స్వయంగా వాదనలు వినిపిస్తూ, ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా లేదన్నారు. మీరు అలా భావిస్తే ఆ జీవోను సవాలు చేయవచ్చని న్యాయమూర్తి జస్టిస్ బీఎస్ భానుమతి వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లపై ప్రత్యేక చట్టం చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరడంపై ఏజీ దమ్మాలపాటి అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట రూపకల్పన పిటిషనర్ కోరిన అంశానికే మాత్రమే తాను పరిమితమవుతానని స్పష్టం చేస్తూ హైకోర్టు ఈ విషయంలో కౌంటర్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## గ్రేటర్ కమిషనర్ కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్ :** గాంధీ జయంతి సందర్భంగా నగరంలో మాంసం దుకాణాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినందుకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు తెలంగాణ హైకోర్టు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరిలో కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా ప్రవర్తించారంటూ దాఖలైన పిటిషన్‌పై నిన్న విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు.తార్నాకకు చెందిన న్యాయ విద్యార్థి వడ్ల శ్రీకాంత్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గతంలో ఇలాంటి ఉత్తర్వులపై శ్రీకాంత్ కోర్టును ఆశ్రయించగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో హైకోర్టు కీలక ఆదేశాలిచ్చింది. స్లాటర్‌హౌస్‌లు, మాంసం దుకాణాల మూసివేతకు సంబంధించిన ఏ ఉత్తర్వులైనా జీహెచ్‌ఎంసీ చట్టం-1955 నిబంధనలకు అనుగుణంగానే ఉండాలని స్పష్టం చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టుకు వివరించారు.